# అంగడి బిడ్డ

- ఎలికట్టె శంకర్‌రావు

**నల్లేనె చెట్టూ చేమతోని పచ్చగ నిగనిగలాడుతుంది. గొర్లు అగుడుబట్టినట్టుగా నాకులాడుతున్నయ్. ఆటి యెనకాల శిన్నర్సయ్య దుడ్డుగ్గర దాపుజేసుకొని నిలబడ్డడు.**

బాడీ జేబుల పొగాకు కాడ తీసి తాటాకు సుట్టల దట్టిచ్చిండు. జెకముక సంచితీసి కొట్టీకొట్టి సుట్ట అంటించిండు. చెంపలు లొట్టలు పడేటట్టుగా, గుండెల నిండా దమ్ము పీల్చిండు. గొర్లమీద వో సూపు తిప్పి దుడ్డుగ్గర సరిచేసుకుండు.

ఆవురావురుమని నాకులాడుతున్నయ్ గొర్లు. కొద్దిగ కడుపు నిండినంక దిక్కులు జూసింది ఆడి గొర్రె. శిన్నర్సయ్య కనిపించేసరికి, 'ఏందీ ఈ మనిసి అవతారం? ఇదుకు యిరాంలేకుంట పనిజేస్తడు. ఒంటి నిండ బట్ట కట్టడు. కడుపునిండ కూడు తినడు' అనుకుంది.

అంత దూరంలో వో పొడేలు తల్కాయ వొంచుకొని గబగబా యేర్కతింటుంది. దగ్గెరికి పో 'ఏంది మావా ఎప్పుడు సూసినా కూటిముచ్చుశెకలే. లోకం గురించి ఒక్క సారన్న ఆలోచించవా?' అన్నది ఆడిగొర్రె.

పొడేలు గుర్రున సూసి 'మనం తల్కాయ వొంచుకుంటెనే కడుపు నింతది. అచ్చకాలు బుచ్చకాలు నెమరేస్తె దవడలు నొస్తయ్. నీకు కొసా మొదలు తెలవదు గని నాకులాడు' అన్నది.

'అది సరె మావా. మన ముంగల తిరగాడే మనిసి గురించన్నా ఆలోచించాలె గదా!' అన్నది ఆడిది. నాకులాడుడు ఆపి 'ఎవలి గురించి నువ్వనేది?' అని తల్కాయ పైకి లేపింది పొడేలు.

'అదే మావా ఈ శిన్నర్సయ్య గురించి. ఏందీ ఈయిన కతా?' అని బర్రున ముక్కులు చీదింది. పొడేలు కొమ్ములు అటిటు యిదిలించి 'ఛూ యిదీ వో బతుకేనా? మాదిగ బతుకు నయంకదా యియ్యాల రేపూ' అన్నది గొంతులో జీరవొస్తుంటె.

పొద్దున వూల్లెనుంచి మనమొస్తుంటె 'గొల్లోనివై పుట్టాల్సినోనివి శిన్నర్సయా పొరపాట్న యెల్వ పుట్క పుట్టినవ్ గనీ' అని మొత్తకు కూసున్న అంసలాయిన జంజం సరిచేసుకుంట అన్నపుడే శిన్నర్సయ్యది వొట్టి గొరమాలిన బతుకని అర్థమైంది మావా. ఇంత దిక్కుమాలిన బతుకు ఎందుకు బతుకుతుండో నాలుగుముక్కలు నీనోటితోని చెప్పరాదా? నిస్టూరపడ్డది ఆడిది. పొడేలు కాసేపు గొర్ల కల్ల చూసింది. అటుమల్లి శిన్నర్సయ్య కల్ల చూసింది. 'ఆయినకూ మనకూ తేడా లేదు. ఒట్టి అంగడం కొడుకు. ఈ ఒక్క ముక్కసాలదానె? బారెడు పొడుగు చెప్పాల్నా? వొంగబడి నాకులాడకుంట' అని కసిరి ఆడి గొర్రె మీదికి కొమ్ములాడించింది.

'నీకు అయి వున్నయనే కదా మావా నీల్గుడు. మనతో కలిసి బతికే మనిసి గురించి నాలుగు మాటలు చెప్పుకుంటె పాపమా? చెపితే నీ నోటి ముత్తేలేమన్న రాల్తయా?' అని ఆడి గొర్రె యటకారంగా పొడిసింది.

'గొర్లగాసే గొల్లోని గురించి చెపితే అయ్యో అంటరు. అదే గొర్లకాసే శిన్నర్సయ్య గురించి చెప్పినమనుకో- అంతన పొంతన లేకుంట ఆ బొచ్చు కాదూ అని మీదికొస్తరు. అందుకనేనే యెన్క ముందాడుతున్న' అని పొడేలు మనసుల మాట కుండబద్దలు కొట్టింది.

'అదేంది మావా? గొర్లగాసెటోని ఎవని బాధలైనా ఒక్క తీర్గనే వుంటయ్ గదా! పని లేనోళ్ళు, పనిగట్టుకొని యిట్లాంటి మాటలు మాట్లాడ్తరు గని నువ్వ చెప్పు' అని ఆడిగొర్రె జాడిచ్చి ముక్కు చీదింది.

'సరే నీకంత యిదిగా వుంటెయిను. సొంతం యిన్నంక ఏంది మావో యిదీ! ఇదంతా నిజమా అని అడిగితివంటె తొకలేపితంత' అని కతందుకుంది.

గొర్లగాసెటోని కత గొర్లకు కూడా తెలుస్తది కదా! మన మందలో చెప్పుకుంటుంటె యిన్న.

అయిదారు తరాల కిందిమాట. శిన్నర్సయ్య తాతకు ముత్తాతెవడో పడమటి రాజ్యంనుంచి బతుకుదెరువుకోసం వొచ్చిండంట. అప్పుడు తుర్కోని రాజ్యం. యెలమదొర కదా! సోపతి కుదిరింది. ఓపట్టె సొంతం మల్పుకొని కాలు మీద కాలేసుకొని బతికిండు. సుట్టుపక్కల పేరెల్లిండు.

ఇంత బతుకు బతికిన కదా! పేరు నిలబడేపని ఏం జెయ్యాల్నా అని ఆలోచించిండు. ఆలోచించి యెంకటేస్పరసామి గుడి కట్టిండు. ఆ సంగతి నైజామోనికి తెల్సి తల్సుకుంటరుగదా' అని వో వొందెకురాలు గుడిమీద రాసిండు. అదే దేవుని మాన్యం.

ఆయనకు యిద్దరు కొడుకులు. ఆల్లు ఎదిగి పెండ్లిండ్లు జేసుకొని పిల్లల గన్నరు. కట్టుకున్నదానికి, ఉంచుకున్నదానికి అని ఒక్కొక్కనికి ఏడెనిమిది మంది పుట్టింగ్రు. మనుసులు పెరుగుతుంటె నైజామోడిచ్చిన యెకరాలు ముక్కలు ముక్కలయినయ్.

అట్లా భాగాలు పంచుకున్నోడు ఒకడు పెంపుజేసుకుంటే యింకోడు తాగి తందనాలాడి పోగొట్టుకుండు. అట్ల వోపంగ దొర కాందానుతో బతికితె యింకో పంగ అడుగునబడి సూదరి జాతోలిగ బతికింది.

అగో ఆ పంగోడే శిన్నర్సయ్య.


శిన్నర్సయ్య తండ్రి గోపయ్యకు పట్టాభూముల్లేవు. మాన్యం భూమి మూడెకరాలు వొచ్చింది. మాన్యం భూమి మాత్రం ఎందుకొచ్చింది అంటే అది వోడు అమ్ముద్దు కొనొద్దు అని సర్కారోడు రాసిండు అందుకని.

గోపయ్యకు వొచ్చిన మూడెకరాలు చెరువు కింద వుంది. చెరువు నిండుగా నీల్లు నింతె మూడు పంటలకు సావు లేదు. అట్ల తిండికి బట్టకు సావులేకుంట బతుకెల్లదీస్తుండు. ఆయినకు అరటి గొలోలిగ వొక్కడే కొడుకు. ఆ మనిషే శిన్నర్సయ్య. శిన్నపుడు బుడ్డగోశి పెట్టుకొని అచ్చనగిల్లలు ఆడిండు. ఆడుకుంట ఆడుకుంటనే తండ్రితోని పొలంకాడికి పోవటం నేర్సుకుండు.

అప్పటికి పెద్దపంగోల్ల పిల్లలు- శిన్నర్సయ్య ఈడోల్లు బల్లెకు పోతుంగ్రు. అది సూసి 'నాయినా బల్లెకు పోతనే' అని అడిగిండు. గోపయ్య కిందికి మీదికి సూసి 'బంగ్లకాడోల్ల పిల్లలు బల్లెకు పోతరు. కడుపు కూటోనికి నీకెందుకురా' అని పొలం కాడికి తీస్కపోయిండు. మల్ల బడి మొకం సూడలే. అయ్య నాగలి దుంతుంటె కొడుకు సద్ది గొంట బోయిండు. అయ్య ఆవును మేపుతుంటె కొడుకు దూడను మేపుతుండు. అట్లా గొడ్లు పొలమూ అని తిరుగుతుంటెనే శిన్నర్సయ్యకు మీసకట్టు మొలిసింది.

ఇంతకాలం చెరువును నమ్ముకునే బతికింగ్రు. చెరువు నిండటం- అలుగెల్లటం మర్సిపోయింది. కోపులు నెర్రెలు బారినయ్. మూడు కార్లు యేసే పంట ఒక కారుతో సరిపుచ్చుకోవాల్సి వొచ్చింది. గోపయ్య తొక్కులాడిండు. ఎట్ల బతకాలె అని తలబట్టుకుండు. ఇంగ చెరువును నమ్ముకుంటె లాభంలేదని బాయిగుంట తీసిండు. వొడ్డెరోల్లు గుత్తకు బట్టి నాలుగు కోలలు తొవ్వింగ్రు.

బాయి సముద్రమయ్యింది. మల్లా యెన్కటి పంట సూసిండు. కొడుకు కూడా ఎదిగొచ్చి ఆసర్రైతుండు. నాలుగేండ్లు గడిసింది. గోపయ్య వొయిసు మీద పడి



మెత్తబడ్డడు. మనుసులే మూలకు పడుతుంటె బావులుం టాయి? నాలుగు కోలల బాయి వొట్టిదే బొంద అయ్యింది. నీల్ల సుక్క లేకుంట పీక్కపోయింది.

అయ్యో నాకొడుకెట్ల బతుకుతడు అని పిసక్కస చ్చిండు. మల్ల వొడ్డెరోల్ల పిల్సిండు. ఆల్లు మల్లోకోల మల్లో కోల అని తొవ్విండ్రు. ఎంత తొవ్వినా ఒక కారు కూడా నమ్మకం లేకుంట అయ్యింది. గోపయ్యకు వొయిసుతో పాటు మనాదిబడి మూలబడ్డడు.

శిన్నర్సయ్యకు చేతుల పని లేకుంట అయ్యింది. కాల్లు బార్లజాపి పండుకోలేక రొండు గొర్రె పిల్లల సంపాయిం చిండు. మూడెకరాలు పడావుపడె దాంట్ల మేపుకోవొచ్చు కదా అని గొల్లోని అవతారమెత్తిండు. గోపయ్య మంచాన బడి మూల్గుతనే వుండు. శిన్నర్సయ్య గొర్రె పిల్లల మేపు తనే వుండు. తల్లికి పిల్ల తోడయి చిన్నపాటి మంద య్యింది. ఇంగ శిన్నర్సయ్య బతుకు గొర్లే అయ్యింది.

శిన్నర్సయ్యకు ఈడొచ్చినా వోలు పిల్లనియ్యలే. ఇంతంత పతార ఉన్నోనికే పిల్లనియ్యటం కస్టంగదా! అదునా గొర్ల కాసుకుంటోనికి పిల్లనిస్తనా అని అందరు యెన్కకు పీక్కుండ్రు. దొరపుట్క కదా! యెల్వోల్ల పిల్లని య్యరు. బెయిటి పిల్లను చేసుకునే కాలం కాదు.

నా కొడుకు పెండ్లి సూడకుంటనే పోతనేమో అని గోపయ్య దిగులు పెట్టుకుండు. అట్ల దిగులు పెట్టుకొని దిగులు పెట్టుకొని నవిసి అట్లనే పోయిండు. శిన్నర్సయ్య బతుకు ఎదుగుబొదుగు లేదు గొర్ల మందల నాలుగు పిల్లలు పెరగటం తప్ప. మంద పెరుగుతుంటె మాన్యం మూడెకరాలల్ల మేతేం సరిపోతది? చెర్లకల్ల పోయెటోడు. నల్లేనె మీద మేపెటోడు. గొర్ల గాసుకుంట రాగాలు తీసె టోడు. తన బతుకును కైగట్టి పాడెటోడు.

ఈడు యెల్వ పుట్కపుట్టి ఏందీ గొల్ల బతుకు అని పెద్ద పంగోల్లు పురుగుకంటె ఈనంగా సూసెటోల్లు.

శిన్నర్సయ్య బతుకు ఎంతకాడికొచ్చిందీ అంటె పెద్ద పంగోని పక్కన పైన కూసోలేడు. కింది కులమోల్ల పక్కన దొంతుగాల్ల కూసోలేడు. అటీటుగాని బతుకయ్యింది.

'నా కొడుకు పెండ్లి కాదేమో! నా వంశం నిర్వంశమైత దేమో! నాకండ్ల ముంగల్నే పీటకం లేకుంటపోతదేమో! అని శిన్నర్సయ్య తల్లి సోకాలు పెట్టేది. 'ఎందుకమ్మా ఆ సోకాలు ఈ దిక్కుమాలిన బతుక్కు పెండ్లి లేకుంటే ఏంది? నేనేం వొరగబెడుతున్నని?' తల్లిని వోదార్సబోయె టోడు. తల్లి మనసు ఊకోదు కదా! ఆమె రంది ఆమెది.

'నా పాపపు కండ్లతో నీకిత్తులు పడుకుంటె సూడ లేండ్రా అయ్యా' అని దిగులు పెట్టుకుంది తల్లి.

కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగదు కదా! చివరాకరికి శిన్నర్సయ్యకు కళ్యాణ గడియొచ్చింది. అదేదో గొట్టె రాజ్యం నుంచి అంతకంటె కడుపుకూటోడు నా పిల్లను చేసుకో అన్నడు. 'నా బతుకూ అంతే. నీ ఎకరాల గురించి అడగను. నీకు ఎకరాలకెకరాలు యియ్యను. నా బిడ్డకు మొగుడు కావాలె. ఏలుకో'' అన్నడు. శిన్నర్సయ్య తల్లి అమాంతం యెగిరి గంతేసి- ఆలిసమైతె ఆడు మనసేడ మార్సుకుంటడోనని తూతూ మంత్రంగా యెంకటేస్పర సామి గుల్లె నెత్తిన యిత్తులేసింది. కొడుకు కోడల్ను కండ్ల నిండగా సూసుకోని 'ఇంగ నేను చెయ్యాల్సినపనేమి లేదురా శిన్నర్సయ్య. మీ నాయిన పైన వుండి 'రావె రావె' అని పిల్లుస్తుండ్రా అని ముసల్ది యెల్లిపోయింది.

శిన్నర్సయ్య సంసారం లింగిలింగనితో ఆరంభమైంది.

గొర్ల కొట్టుకొని యేనె కాడికొస్తడు. పొద్దాంగేయాల్లకు లచ్చువమ్మ మొగనికి సద్దితీసుకొని వొస్తది. పొద్దుం దాంకా గొర్లెంటనే తిరిగి యిల్లు జేర్తది. ఇదీ శిన్నర్సయ్య కత అని ముగిచ్చింది పొడేలు.

'నువ్వు మా శినాలోనివి మావా! తాతల గురించి చెప్పి నవ్. శిన్నర్సయ్య వొయిసు గురించి చెప్పినవ్ బానే వుంది కాని శిన్నర్సయ్య ఇప్పుడు వొయిసుల లేడు కదా! ఆ తర్వాత కత చెప్పవా' అన్నది ఆడిగొర్రె.

పొడేలు దబదబా నాలుగు పోసలు మింగి, ఆ కత అంటే అలుపూ సొలుపు లేకుంట చెప్పిన. ఈ కత నా నోటితో చెప్పలేనే' అని మల్లా పోసలకొంగింది.

ఆడిగొర్రె అల్లడం తల్లడమయ్యి 'బాగున్న రోజుల్ను ఎవడైనా కత చెపుతడు. కస్టకాలాన్ని కైగట్టి చెప్పాలె. అది గొప్ప' బత్తిమొడేసింది. పొడేలు మల్లా తల పైకెత్తి, 'నువ్వు నమ్మూ నమ్మకపో నేను యిన్నదే చెపుత. అంతా యిని... నా మీదికి కాలు దువ్వొద్దమ్మా' అన్నది.



ఇల్లు... పెండ్లం... గొర్లు... శిన్న ర్సయ్య బతుకు సాగిపోతుంది. ఓ పిల్లాపీసు లేదు. శిన్నర్సయ్య మాత్రం ఈ అడివి బతుకు బతికేదానికంటె పుట్టకుంట వుండటమే మేలుకదా! యెంకటేస్పరసామి ఆ గోస సూడలే కనే యిట్ల కాపాడుతుండు' అనుకుండు.

'మనిషి పుట్క పుట్టినంక కస్టాన్ని కస్టం తీర్గనే సూడాలె. ఈనికిన్ని కస్టాలెందుకుంటయ్. అయ్యన్ని మాదిగోని కస్టాలు కదా అనే తాకట్లమారి కొడుకులు ఉంటరు కాద నను. కాని నాకోసమన్నా చెప్పుమావా' అని పోరింది.

పొడేలు గొంతు సరాయించుకొని కతందుకుంది.

ఇల్లు... పెండ్లం... గొర్లు... శిన్నర్సయ్య బతుకు సాగిపో తుంది. ఓ పిల్లాపీసు లేదు. శిన్నర్సయ్య మాత్రం ఈ అడివి బతుకు బతికేదానికంటె పుట్టకుంట వుండటమే మేలుకదా! యెంకటేస్పరసామి ఆ గోస సూడలేకనే యిట్ల కాపాడుతుండు' అనుకుండు.

లచ్చువమ్మ మాత్రం అయ్యో వో బిడ్డను ఎత్తుకోని బతుకు బతుకేనా అని కుమిలిపోయింది. మొగనికి సద్దితీ సుకొచ్చి నల్లగుండ్ల మీద కూసుంటది. గొర్రెపిల్ల పాలు శీకుతుంటె సూసి పొట్టమీద చెయ్యేసుకొని దెవులాడుకుం టది. శిన్నర్సయ్య అది సూసి సూడనట్టుగానే సుట్ట తాగు కుంట దిక్కులు జూస్తడు. లచ్చువమ్మ కస్టం ఒక పొద్దుది కాదు. ఒక మాపుది కాదు. కాని ఏంజేస్తది? అన్నింటికి దేవుడున్నడులే అని బారమేసి కూసుంది.

'ఎంత రాతుంటే అంతే గని ముంగల పొంటి యెట్లబ తకాలె. రోజురోజుకు ఈడు మీదపడుతుంటె ఈ గొర్లెంట తిరుగుతవా? అయినా యెల్వోడన్నంక యవుసాయం చెయ్యకుంటె యెట్లని మొగన్ని పట్టుకొని గాయిపెట్టింది.

'నేను వొయిసొచ్చినకాన్నుంచి గొర్లేగదా కాసిందీ. మేడి కాడి మా నాయినతోనే కదా పోయిందీ అని' శిన్నర్సయ్య నీల్లునమిలిండు.

అయినా లచ్చువమ్మ ఊకోదుకదా! యవుసాయం జేస్తెనే యింత కదరుంటది. అదిలేకనే కదా మనం అంత లేము. పెద్ద పంగోల్ల ఇండ్లల్ల పెండ్లిల్లకు మనల కొంతుండ్రా? సాకలి, మంగలోల్ల పిలుస్తుండ్రు. మాల మాదిగోల్ల పిలుస్తుండ్రు. మనలెందుకు పిలుస్తలేరు? అన్నన్నగతికులమనే కదా!' మొగన్ని దులిపింది.

శిన్నర్సయ్య ఆలోచన్ల పడ్డడు. ఇది వొట్టి అంబేదది అనుకుంటె యివురం తెలిసిందే కదా! అని మురిసిపో యిండు. ఎట్లా యేం జేయమంటవ్? అన్నడు.

'మూడెకరాలుంది కదా! దానిమీద సర్కారోని అప్పుతీ సుకొని ఇంత నీల్ల వొస్తరి సూసుకుంటె మారాజోలిగ దున్నుకొని బతుకొచ్చు కదా! ఈ దిక్కుమాలిన బతుకెం దుకు?'. శిన్నర్సయ్యకు సొంతం అర్థమైంది. తను చెయ్యాల్సిందేందో పెండ్లం అరటిపండోలిగ వొల్సి పెట్టిం దాయె. పొద్దూకంతల గొర్లదొడ్లె తోలి సక్కగ బంగ్ల కాడా యిన యింటికి పోయిండు. బంగ్లకాడాయిన అంటె పెద్ద పంగోడే. పోయి బల్లెపీట మీద కూసోవాల్నో కింద కూసోవాల్నో తెల్వక నిలబడ్డడు. బంగ్ల కాడాయిన, శిన్న ర్సయ్యను సూసి 'ఏంది సంగతీ?' అన్నడు.

'మూడెకరాలుంది కదా! నీల్లు లేక పడావుబడ్డది. అంత అప్పు యిప్పిస్తె యవుసాయం జేసుకుంట' అన్నడు తట పటాయించుకుంట.

బంగ్లకాడాయిన ఎగాదిగా సూసి పడీ పడి నవ్విండు. నవ్వీ నవ్వి 'మూడెకరాలు నీఅయ్య సంపాయించిన పట్టా భూమి అనుకుంటున్నవా? మాన్యం భూమిమీద అప్పి య్యటానికి సర్కారోడు పిచ్చోడు కాదు' అన్నడు.

శిన్నర్సయ్య బిత్తరపోయి నిలబడ్డడు. కండ్లనిండుగా నీల్లు తీసుకొని 'ఈ గొర్రె బతుకు బతకలేను ఎట్లన్న సూడ్రి' అని పబ్బతి పట్టిండు. బంగ్ల కాడాయిన, 'నీ అంత యెర్రిబాగులోన్ని యాడసూడలే. అదికాని ముచ్చె టగని గొర్లకాసుకొని బతుకుపో' అన్నడు.

శిన్నర్సయ్య తల్కాయ నేలకేసుకొని యింటికొచ్చిండు. తనకు ఈ జల్మలో నాగలి పట్టి దున్నె రాత లేదని అను కుండు. పెండ్లాన్ని పట్టుకొని 'యెర్రిదాన బోడిసలాలిచ్చి బంగ్లకాడోని ముంగల యెదవను చేసినవు గదనే' అని వొంటి కాలుమీద లేసిండు. మల్ల లచ్చుమమ్మ కండ్లల్లో నీల్లు చూసి 'మనకు రాతలేదు. ఆ యెంకటేస్పరసామి గొర్లకు మనకే రాసిపెట్టిండు' అని దగ్గెరికి తీసుకుండు.

కత చెప్పమంటె అంతూపొంతూ లేకుంట చెపుతున్నవ్! మాన్యంమీద అప్పియ్యరన్న గ్యానం శిన్నర్సయ్యకు లేదా ఏందీ' అన్నది ఆడి గొర్రె మెడను సాగదీసుకుంట.

పొడేలుకు స్రురున కాలి 'అదే మరి ఏలుపెట్టి గెలకట మంటె. శిన్నర్సయ్యకు అచ్చిరం ముక్కరాదు. ఆల్లయ్యకు ఎద్దుముడ్డి తప్ప యింకోటి తెల్వదు. శిన్నర్సయ్య ఎదిగిన కాన్నుంచి గొర్ల కొట్టుకొని యేనె మీదనే తిరుగుతుండె. ఇన్ని యిచిత్రాలు ఎట్ల తెలుస్తయ్' అని కొమ్ములిసిరింది.

ఆడి గొర్రె గమ్మున మూసుకొని 'ఆ తర్వాత?' అన్నది.

'ఏవుంది? శిన్నర్సయ్య గొర్ల కొట్టుకొని యేనెక్కిండు. మల్ల మాన్యం దిక్కు మల్లి సూడలే. సందుల సడేమియా అన్నట్టు వొందెకరాల మాన్యంల మాపుకుమాపే జెండాలు మొలిసినయ్. యెంకటేస్పరసామి మూసుకొని గుడితలు పులేసుకుండు.

కాలం ఆగుతాది? పొద్దూకుతుంది తెల్లారుతుంది. ఆన కాలం యెండకాలం అని తిరిగిపోతనే వున్నయ్. శిన్న ర్సయ్య బతుకు యాడేసిన గొంగడి ఆన్నే అన్నట్ట య్యింది. ఆనకాలం పచ్చి మేతకు యేనెక్కిస్తడు. యెండ కాలం చేన్లు లూటిపోతె ఆండ్ల మేపుతడు.

యెండకాలమొచ్చిందంటె శిన్నర్సయ్యకు బలే గిరాకి వుంటది. బంగ్లాకాడాయిన కాన్నుంచి చిన్నాసాముల దాంక. 'శిన్నర్సయా ఉన్నవా' అనుకుంట వొస్తరు. శిన్న ర్సయ్య సుట్ట తాగుకుంట గుడ్సెల నుంచి బెయిటికొస్తడు.

(మిగతా 19వ పేజీలో)

# సైన్స్ టిప్

-సి.వి.సర్వేశ్వర శర్మ


## మేఘాలు ఎలా విద్యుదావేశం చెందుతాయి?

విద్యుదావేశం చెందిన మేఘాలవల్ల మెరుపులు రావడం, పిడుగులు పడడం జరుగుతుంది. విద్యుత్ డిశ్చార్జి కావడంవల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది.

కొన్ని అనుకూల పరిస్థితులలో మేఘాలమీద పోగుపడిన విద్యుదావేశం చాలా బలమైన విద్యుత్క్షేత్రాన్ని ఏర్పరుస్తుంది. ఈ విద్యుత్ క్షేత్రం బలతీవ్రత ఎంత ఉంటుందంటే నడుమ ఉండే గాలిని కూడా ఇది విద్యుత్ వాహకంగా మార్చగ లదు. వర్షం వచ్చే సమయా లలో ఇటువంటి పరిస్థితులు మనం గమనిస్తూ ఉంటాము.

మేఘంనుండి గాలి గుండా ఈ విధంగా విద్యుత్ ప్రవహిం చేసరికి ఈ విద్యుత్ ప్రవాహ మార్గంలోని గాలి ఎంతో వేడెక్కి పోతుంది. దాని ఉష్ణోగ్రత ముప్పయి వేల డిగ్రీల కెల్విన్‌కు మించి ఉంటుంది.

అంత వేడిలో విడుదలయ్యే కాంతి మనకు ఆకాశంలో మెరు పులా కన్పిస్తుంది. పైగా ఉష్ణో గ్రత అపరిమితంగా పెరగడం వల్ల పీడనం పెరిగి ఈ విద్యుత్ ప్రసారం ఉరువుముగా పెద్ద ధ్వనితో వినబడుతుంది.



తుఫాను మేఘాలవల్ల ఏర్పడే గరిష్ఠ విద్యుత్ క్షేత్ర బలం ఎంత ఉంటుంది? ఈ ప్రశ్నకు జవాబు ఖచ్చితంగా తెలియదు. కారణం ఏమిటంటే మేఘాల్లో ఎంత విద్యుదావేశం పోగవు తుందనే విషయం కొలవడం సాధ్యంకాదు. ఏ విషయమైనా ప్రయోగశాలలో చేసిన ప్రయోగాల ఆధారంగానే నిర్ణయి స్తారు.

మేఘాలలో ఏర్పడే ధన, ఋణ విద్యుదావేశాలు వేరు బడడం, ఏర్పడడం శరవేగంగా జరుగుతాయి. వర్షం వచ్చే సమయంలో మెరుపులు, ఉరుములు, పిడుగులు వస్తాయి.

మేఘాలలో అంతర్గతంగా తిరగబడడం ఉంటుంది. దీని వల్ల మేఘాలలోని రకరకాల సైజుల్లో ఉండే నీటి బిందువులు ఉష్ణోగ్రత హెచ్చుతగ్గుల పరిస్థితిలో జతపడతాయి. మేఘా లలో ఉండే వడగళ్లతో అతి చల్లదనంలో వున్న నీటి బిందు వులు ఢీకొన్నప్పుడు, ఆ నీటి బిందువు చిన్న సైజు నీటి బిందువుగా విడిపోతుంది. అతి చల్లదనం అంటే నీరు గడ్డ కట్టకుండా సున్నా డిగ్రీల సెలిసియస్ ఉష్ణోగ్రతకన్నా తక్కువ ఉంటుంది.

ఈ విధంగా నీటి బిందు వులు బద్దలవడంతో ధన, ఋణ విద్యుదావేశాలు వేరవుతాయి. ధనావేశం చెందిన చిన్నసైజు నీటి బిందువులు తేలికగా ఉంటాయి. కాబట్టి గాలి ప్రవా హాలచే పైకి తీసుకుని పోబడ తాయి.

బరువైన భారీ వడగళ్ళు ఋణ విద్యుదావేశం పొంది కిందికి దిగుతాయి. అంటే మేఘంలో పైభాగం ధనావేశం, కింది భాగం ఋణావేశం కల్గి ఉంటాయి. కేవలం అయిదు నుండి పది నిముషాల కాల వ్యవధిలో వెయ్యి వోల్టుల తీవ్రత గల విద్యుత్ క్షేత్రం ఈ రకమైన మెకానిజం వల్ల ఏర్పడు తుంది. ★

**అంత వేడిలో విడుదలయ్యే కాంతి మనకు ఆకాశంలో మెరుపులా కన్పిస్తుంది. పైగా ఉష్ణోగ్రత అపరిమితంగా పెరగడంవల్ల పీడనం పెరిగి ఈ విద్యుత్ ప్రసారం ఉరుముగా పెద్ద ధ్వనితో వినబడుతుంది.**

---

*(9వ పేజీ తరువాయి)*

'ఆ తోటబాయి మల్లె రొండు మావులు మందబెట్టువై తివీ' అని మా పావురంగ అడుగుతరు.

శిన్నర్సయ్య తల్కాయ ఊపుతడు. అడిగినోల్లందర్కి మంద బెడ్తడు. మందకాన్నే కావలి పంతడు. యే కుక్కలు నక్కలు రాకుంట తెల్లవార్లు ఆట్‌హూట్ అనుకుంట తిరు గుతడు. మల్ల తెల్లారి ఇంకో ఆసామికి...

లచ్చువమ్మ తట్టపట్టుకొని యర్రమన్ను తెస్తది. పాటి మీదికి పోయి పూతమన్ను తెస్తది. గోడలు పొతం జేస్తది. యెండకాలం ఏ గవుండ్లోన్నో పట్టుకొని నాలుగు కమ్మలు సంపాయించి యింటి మీద కప్పు కప్పుతరు. రొండేంట్ల కోసారి ఈ గోస పడలేక 'ఊల్లె అందరికీ యిండ్లు యిస్తుండ్రుగా. నువ్వు పోయి అడగరాదూ? ఈ పాత కొంపల యెన్నాల్లు వుంటం? సొంతం సోరుప్పువూరి ఎప్పుడు కూలి సస్తమో తెలుస్త లేదాయే' అని వోనాడు యాస్టపోయింది లచ్చువమ్మ.

శిన్నర్సయ్యకు నిజమే కదా అనిపించి ఆశపడ్డడు. సర్పంచి కాడికి 'వోయిల్లు పెట్టరాదురీ' అని ఆసుబోసి నట్టు తిరిగిండు.

సర్పంచ్ బంగ్ల కాడోడు నవ్వినట్టే నవ్వి 'సర్కారోడు ముందుగాల మాల మాదిగోల్ల కియ్యమన్నరు యిచ్చిన. తర్వాత యెన్క బడ్డోల్ల కియ్యమన్నరు యిచ్చిన. ఇప్పుడు యెల్లోల్ల కియ్యమని చెప్పితె నీకిస్తలే' అని కట్టిర్సినట్టుగా అన్నడు.

శిన్నర్సయ్య ఇండ్లు లేనోల్ల కిస్తరనుకున్నగని కులం జూసిస్తరనుకోలే' అని నసుగుకుంట వొచ్చిండు.

సర్పంచి మల్ల పిల్సి 'యిగో నీ యిల్లు' అని అనలే. శిన్న ర్సయ్య పోయి 'ఏమాయె' అని అడగలే.

అటీటుగా కుంట పుట్టినం. అటుపైనా ఆనం. ఇటు కిందా ఆనం అని మూసుకుండు.

ఇగో ఇప్పుడు నల్లేనె మీద తిరుగుతుండు. 'ఇదీ శిన్న ర్సయ్య కత' అని ముగించింది పాడేలు పొడుగ్గా ముక్కుల గుండ గాలొదిలి.

'ఏంది మావా ఈ రోసిన బతుకు?' అని ఆడిగొర్రె జాలిగ శిన్నర్సయ్య కల్ల చూసింది.

'వోసే పిచ్చి మొకందానా! గడ్డీగాదర తిని బలికే గొర్రె ముండవు కాబట్టి నీకట్లు చివ్వుక్కుమన్నది గని కూడు తినే మనసులకు అనిపిస్తదా? ఆల్ల తాతలు కస్టపడి సంపా యించిండ్రా? పుక్కడికి మల్లుకున్నదేగా! ఎట్ల వొచ్చిందో అట్ల పోయిందీ అంటరు. మాల మాదిగోల్లు కస్టమడత లేరా? ఈయినేంది పీకుడుమంతుడు? ఈయిన ముత్తాత సుకపడ్డడు కదా! ఈని కస్టాన్ని చూసి జాలిపడేదెందుకు? అని కారుకూతలు కూస్తరు తెలుసా' అని లోకం గురించి కూ చెప్పింది పాడేలు.

ఏమో మావా? ఈ కొత్త మాటలు నాకైతె అర్థమైతలేవు. అయినా తాతలు నేతులు తాగిండ్రని మనవండ్ల మూతులు కట్టటమేంది' అని యిచిత్రపోయి అడిగింది ఆడి గొర్రె.

దీనికి సిద్ధాంతం అర్థమయితట్టు ఎట్ల చెప్పాల్నా అని పాడేలు ఆలోచిస్తుంటే శిన్నర్సయ్య దుడ్డుకర్ర లేపి 'నాకు లాడకుంట మూతులెత్తుకొని అమ్మాడమ్మాలు కొడుతు న్నయ్ సూడు' అని ఉలాసిగా వోటెయ్యబోయిండు.

నల్లేనె ఆవిలికి పొద్దొంగింది. గొర్ల మంద బాట పట్టింది.

★